క్లుప్తంగా

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

సి.బెళగల్: బాలికలు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సి.బెళగల్ పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆదినారాయణ సూచించారు. బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం సి.బెళగల్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో బాలికలపై అత్యాచారాలు, లైంగిక దాడులు, కిడ్నాప్‌లు జరుగుతున్న తీరును, రక్షణ చర్యలను వివరించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కోడుమూరు రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం ఎంపీపీ గాడి రూతమ్మ అధ్యక్షతన కోడుమూరు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు.

నేడు విజిలెన్స్ కమిటీ సమావేశం

గూడూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం మండల స్థాయి సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్మన్ అయిన తన అధ్యక్షతన జరిగే సమావేశంలో కో చైర్మన్ ఎంపీపీ సునీత, సభ్యులు మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మౌలాలి తదితరులు పాల్గొంటారన్నారు.

కేసీ కాల్వకు 1,255 క్యూసెక్కుల విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుండి కేసీ కాల్వకు 1,255 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు బుధవారం డ్యామ్ అధికారులు పేర్కొన్నారు. రిజర్వాయర్‌లో 0.990 టీఎంసీల నిల్వ ఉన్నదని, ఇన్ ఫ్లో నిలిచిపోయిందని చెప్పారు.

శాంతిరాం ఫార్మసీ కాలేజీకి ఏ ప్లస్ గ్రేడ్



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టి

పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న శాంతిరాం ఫార్మసీ కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించినట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధన ప్రకారం తమ కాలేజీలో ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెప్పారు. దీనిపై ఇటీవల విజయవాడలో ఉన్నత విద్యా మండలి నిర్వహించిన ఆర్ఏఎస్ఏ ఎస్వీడీఏ 3.35 సీజీపీఏలో తమ ఫార్మసీ కాలేజీకి ఏ ప్లస్ గుర్తింపు వచ్చిందన్నారు. మంత్రి బొత్స చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు వెల్లడించారు.

నేడు బ్రాహ్మణదొడ్డిలో హెల్త్ క్యాంప్

సి.బెళగల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం సి.బెళగల్ మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు బుధవారం ప్రటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌నలో వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రీ సర్వేకు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

గడివేముల: గ్రామంలో త్వరలో జగనన్న భూ రక్ష–శాశ్వత భూ హక్కు కార్యక్రమం కింద చేపట్టే రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు కోరారు. బుధవారం మండల పరిధిలోని పెసరవాయి గ్రామ సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం రీసర్వే చేస్తుందన్నారు. భూరికార్డులను రైతులు వీఆర్వోలకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో నంద్యాల వ్యవసాయ సంఘం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వీఆర్వో హరీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



పెద్దటేకూరులో కంటి పరీక్ష చేస్తున్న దృశ్యం



వైద్య సేవలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ రామగిడ్డయ్య



మంచాలకట్ట గ్రామంలో మహిళకు బీపీ చెక్ చేస్తున్న వైద్యుడు చిన్న మద్దిలేటి

ఆరోగ్యమే సంపద

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి
- ప్రజలు జిల్లా కలెక్టర్ సృజన పిలుపు
- ఉల్చాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- హాజరైన కోడుమూరు ఎమ్మెల్యే

కర్నూలు సిటీ: ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉండటమే సంపదగా భావించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం కర్నూలు మండల పరిధిలోని ఉల్చాల గ్రామం సచివాలయం-1లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ హాజరై వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇద్దరు స్పెషలిస్టులతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా ఇస్తారని చెప్పారు.

సద్వినియోగం చేసుకోండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ అన్నారు. 15 రోజులకు ఒకసారి గ్రామంలోనే వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తారన్నారు. ఉల్చాల గ్రామంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రోడ్లు, తాగునీరు తదితర సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. గ్రామంలో నాలుగు కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సీలకు శ్మశాన వాటిక కోసం ఎకరన్నర స్థలాన్ని ఇప్పించామన్నారు. ఎంపీపీ వెంకటేశ్వమ్మ మాట్లాడుతూ గ్రామ రోడ్డు విస్తరణతో పాటు పొదుపు మహిళలకు ఊరిలో ప్రత్యేక భవనాన్ని నిర్మించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి గిడ్డయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు డి.వాసు, వైస్ ఎంపీపీ నెహిమ్యా, గ్రామ సర్పంచ్ సాగర్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా, తహసీల్దారు శివరాముడు, ఎంపీడీఓ అజాంఖాన్, తదితరులు పాల్గొన్నారు.



ఉల్చాల గ్రామంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన, చిత్రంలో ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్

ప్రజారోగ్యానికి పెద్దపీట

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.ఆదిమూలపు సతీష్ అన్నారు. కర్నూలు మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ...సీఎం వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా వైద్య రంగాన్ని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. స్థానికులు కొందరు సతీష్‌ను సన్మానించారు.

ప్రజలకు ఆరోగ్య భరోసా

కల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య భరోసా ఇస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ రామగిడ్డయ్య అన్నారు. బుధవారం పెద్దటేకూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ సందర్శించి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మునిస్వామి, నాయకులు హనుమంతురెడ్డి, ఈఓఆర్డీ రవి కిషోర్, పీహెచ్‌సీసీ వైద్యులు, ఇద్దరు స్పెషల్ డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచాలకట్ట గ్రామంలో..

గడివేముల: మండలంలోని మంచాలకట్ట గ్రామం ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్ రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అవసరమైన వారికి మందులు, దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంతోషంగా ఉంది



మా గ్రామంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించి అన్ని వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. నేను గత కొన్ని రోజులుగా దృష్టిలోపంతో బాధపడుతున్నాను. బయట చూపించుకునే ఆర్థిక స్థోమత లేదు. బుధవారం మా ఊరిలోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా కంటిచూపు పరీక్షలు చేశారు.అద్దాలు కూడా ఇస్తామన్నారు. పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం సేవలందిస్తున్నందుకు సంతోషంగా ఉంది.

– సమీర్ అహమ్మద్, మంచాలకట్ట

పరీక్షలన్నీ ఉచితంగా చేశారు



డాక్టర్లు మా గ్రామానికి వచ్చి ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉంది. వైద్య శిబిరంలో నాకు బీపీ, మధుమేహం, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. బయట డాక్టర్ల వద్ద చూపించుకుని మందులు తెచ్చుకోవాలంటే ఎంతో ఖర్చు అవుతుంది. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.

– కె.కోట్టయ్య, పెద్దటేకూరు

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

గూడూరు రూరల్: వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పేదల ఆరోగ్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్.ఖానాపురంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం 104, 108 వంటి వాహనాలను అందుబాటులోకి తీసుకునివచ్చిందన్నారు. గతంలో 1000 జబ్బులకు మాత్రమే ఆరోగ్యశ్రీ కింద వైద్యం ఉండగా ప్రస్తుతం 3000 పైగా వ్యాధులకు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు–నేడు కింద ఆసుపత్రులను అభివృద్ధి పరచడంతో పాటు కొత్తగా మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామాల్లోనే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇంటింటికి వైద్యాన్ని తీసుకునివచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను వినియోగించుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిస్వామి, ఎంపీడీఓ మాధవీలత, తహసీల్దార్ వెంకటరమణ, గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పీఎస్ అస్లాం, నరసింహారెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చనుగొండ్లలో తాగునీటి పైపులైన్‌కు భూమి పూజ

చనుగొండ్లలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పైపులైన్ పనులకు బుధవారం ఎమ్మెల్యే సుధాకర్ భూమి పూజను చేశారు. సచివాలయ నిధులు రూ. 20 లక్షలతో తాగునీటి పైపులైన్, కాలనీల్లో మినీ ట్యాంకుల ఏర్పాటు వంటి పనులను చేపట్టనున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరిగిన సమయంలో తాగునీటి సమస్య ఉందని, పైపులైన్లు, మినీ ట్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడం జరిగిందన్నారు.ఈమేరకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పనులను చేపట్టామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, కో ఆప్షన్ సభ్యుడు దౌల, గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ అబేలు, మహేశ్వరరెడ్డి, మాధవస్వామి, యువరాజు, రంగయ్య, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూరంలో వైద్య సేవలపై వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్



వెంకటగిరి హెల్త్ క్యాంప్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.సుధాకర్



కంబదహాల్ హెల్త్ క్యాంప్‌లో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచాలన్నదే సీఎం లక్ష్యం

కోడుమూరు రూరల్ : ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే డా.సుధాకర్ సందర్శించారు. క్యాంపులో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీయడంతో పాటు, ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటిని, కుటుంబాన్ని ఆరోగ్య పరంగా సురక్షితంగా ఉంచేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకుని వైద్యసేవలు పొందాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, డాక్టర్లు జయంతి, నస్రీన్, మధన్, ఎంపీహెచ్ఈఓ నరసప్ప, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జి లాయర్ ప్రభాకర్, స్థానిక నేతలు మధుమోహన్‌రెడ్డి, రామగిడ్డయ్య, చిన్నా, రంగన్న, బలరాం, మధు, ఐసీడీఎస్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటరీలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

వెంకటగిరిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుకు ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. క్యాంపుకు సుమారు 400మందికిపైగా ప్రజలు తమ తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ఆరోగ్య భద్రత

సి.బెళగల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కలుగుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని కంబదహాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాప్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. హెల్త్ క్యాంప్ నిర్వహణపై డాక్టర్లను, అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కేస్‌షీట్ల రిజిస్ట్రేషన్, ఓపీల జారీ, కంటి వైద్య పరీక్షలు, ఈసీజీ, కంటీ, రక్త పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలను పరిశీలించిన ఎమ్మెల్యే వైద్యులకు, అధికారులకు సూచనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతనిధులతో కలిసి రోగులకు ఎమ్మెల్యే మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల, జిల్లా మలేరి అధికారి (డీఎంఓ) నూకరాజు హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, సి.బెళగల్ ఎంపీటీసీ సభ్యుడు వీరన్న గౌడ్, నాయకులు రాముడు, రాజు రఘురెడ్డి, సూర్యచంద్ర, రాజు, ఏలియ తదితరులు ఉన్నారు.

బురాన్‌దొడ్డి హెల్త్ క్యాంప్‌లో 461 మందికి వైద్య పరీక్షలు

మండల పరిధిలోని బురాన్‌దొడ్డి హెల్త్ క్యాంప్‌లో 461 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ సునిత తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, డాక్టర్లు సునిత, శ్రావణి, కేధార్‌నాథ్‌గౌడ్, రోహిత్‌రాఘవేంద్ర, కంటి వ్యాధి నిపుణుడు సంపత్, వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం

- ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా వైఎస్ జగన్ పాలన
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని

పాణ్యం: 2019 ఎన్నికల ముందు తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నెరవాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ నాయకుడు అందించలేని పారదర్శక పాలనను సీఎం వైఎస్ జగన్ అందిస్తున్నారన్నారు. ఆయన చెప్పారంటే చేస్తారనే నమ్మకం ప్రజలకు కలిగిందన్నారు. నాలుగున్నరేళ్ల పాలనే ఇందుకు ఉదాహరణ అన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. నాడు జన్మభూమి కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులు దోచుకున్నారన్నారు. నేడు అర్హతే ప్రామాణికంగా పేదలకు పథకాలు అందజేస్తున్నామన్నారు.వచ్చే ఎన్నికల్లో మరోసారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

ప్రతి గ్రామం అభివృద్ధి

వైఎస్ఆర్‌సీపీ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. ఏవైనా సమస్యలుంటే తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తరచుగా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, సర్పంచ్ లింగాల శారదమ్మ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడికి సంక్షేమ పథకాల క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

పెద్దాసుపత్రి ఏడీ రమేష్‌బాబు సరెండర్

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏడీ రమేష్‌బాబును డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సరెండర్ చేస్తూ బుధవారం సూపరింటెండెంట్ డాక్టర్ వి. వెంకటరంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రి నిధుల దుర్వినియోగం, నిబందనల మేరకు ఖర్చు పెట్టకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశా లు పట్టించుకోకపోవడం, రికార్డులు, కార్యాలయ నిర్వహణలో వైఫల్యం, ఆసుపత్రి ఆదాయ, వ్యయాల కు సంబంధించి సరైన లెక్కలు చూపకపోవడం తదిత ర విషయాలను కారణంగా చూపిస్తూ ఆయనను సరెండర్ చేశారు. ఏడీ వ్యవహారంపై గతంలో నిర్వహించిన ఆ సుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశాల్లోనూ ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రస్తావించినా అధికారులు పట్టించుకోలేదు. డాక్టర్ వి. వెంకటరంగారెడ్డి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టాక అన్ని అంశాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తుండటంతో విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల స్టేషనరీ బిల్లుల విషయమై జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులును సస్పెండ్ చేసిన విషయం విదితమే.

స్త్రీ ,పురుషులు సమానం

కోడుమూరు రూరల్ : సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని కోడుమూరు మహిళా ఏఎస్ఐ దుర్గాదేవి సూచించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ దుర్గాదేవి మాట్లాడుతూ బాలికల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, దిశా చట్టం కింద రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఎంపీహెచ్ఈఓ నరసప్ప మాట్లాడుతూ బాలికల పట్ల చిన్న చూపు తగదని, భ్రూణ హత్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చిందన్నారు. బాలికల నిష్పత్తి 1000మంది బాలురకు 943మంది ఉన్నారన్నారు. తల్లిదండ్రులు బాలురు, బాలికలను సమానంగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసియాబేగం, హెల్త్ సూపర్‌వైజర్ కమాల్‌బాషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వనిత, మహిళా పోలీసులు జ్యోతి, శోభారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తునన కేజీబీవీ విద్యార్థినులు

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయండి

సి.బెళగల్: ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేయాలని మండల ప్రత్యేకాధికారిణి, జిల్లా మత్స్యశాఖ డీడీ శ్యామల సూచించారు. బుధవారం ఈఓఆర్డీ సందీప్‌తో కలిసి డీడీ మండలంలోని సి.బెళగల్, కంబదహాల్ గ్రామాలలో పర్యటించారు. సి.బెళగల్‌లోని అంగన్‌వాడీ కేంద్రం – 6ను తనిఖీ చేశారు. అదేవిందగా కంబదహాల్ గ్రామంలోని జగనన్న కాలనీని సందర్శించారు. గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీడీ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు అందుతున్న సేవలు, సౌకర్యాలు, వసతులను వివరించారు. అనంతరం గ్రామంలోని రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పాటించడం లేదని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎం నాగన్నకు సూచించారు.



కంబదహాల్ రెగ్యులర్ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారిణి శ్యామల

డిప్యూటీ కమిషనర్‌గా ఎస్వీ శివారెడ్డి

కర్నూలు (టౌన్) : నగరపాలక డిప్యూటీ కమిషనర్‌గా ఎస్వీ శివారెడ్డి నియమితులయ్యారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్యాడర్లలో పదోన్నతులు కల్పించి మున్సిపల్ కమిషనర్లుగా బదిలీ చేసింది. ఆంధ్రప్రదేశ్ సచివాలయం బీసీ సంక్షేమ శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆయనకు గ్రేడ్ –1 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు డిప్యూటీ కమిషనర్‌గా నియమించింది.

కేవీపీఎస్ జెండావిష్కరణ

కల్లూరు: మండల పరిధిలోని పెద్దపాడు గ్రామంలో బుధవారం కేవీపీఎస్ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, చిరంజీవి, చక్రపాణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి మృతి

ఓర్వకల్లు: ప్రమాదవశాత్తు కింద పడి ఓ కార్మికుడు మృతి చెందాడు.మండల పరిధిలోని గుమ్మితం తండా సమీపంలో కరెంట్ టవర్ పనులు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. ఎస్ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు.ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ హేమ్ బ్రహ్మ (31) అనే కార్మికుడు గుమ్మితం తండా సమీపంలో కరెంటు పని చేస్తున్నాడు. బుధవారం ప్రమాదవశాత్తు టవర్‌పై నుంచి కింద మృతి చెందాడు. ఈమేరకు మృతుడి అన్న కిషప్ చందు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.